# పెన్ పవర్

9 YEAR ANNIVERSARY

ఉభయ గోదావరి

కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు




## జగన్ అధికారం చేపట్టి రెండో విధ్వంసం

# అన్నా క్యాంటీన్ మూసివేత: మంత్రి నిమ్మల

### మూడు పూట్ల పేదల కడుపు నింపేందుకే రుచి శుచితో అన్నా క్యాంటీన్ ఏర్పాటు

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -16:** జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి మొదటి విధ్వంసం ప్రజా వేదిక కూల్చివేత.. రెండో విధ్వంసం అన్నా క్యాంటీన్ మూసివేత అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో అన్నా క్యాంటీన్ శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించి పేదలకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేవలం 15 రూపాయలకే నిరుపేదలకు మూడు పూటలా కడుపు నింపేలా గత టిడిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్ల కు శ్రీకారం చుడితే తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పేదల కడుపులు కొట్టాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్ మూసివేసి ఆస్తులను కూడగట్టుకున్నారు అన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ నాయకులకు జరగని పరాభవం జగన్, వైసీపీ నాయకులకు ప్రజలు చక్కని గుణపాఠం చెప్పారని దుయ్యబట్టారు. పాలకొల్లులో అన్న క్యాంటీన్ ప్రారంభించడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందన్నారు. నిరుపేదలకు, భవన కార్మికులకు, కార్మికులు, ఆటో రిక్షాలు తదితర పేదలకు కేవలం రూ 15 రూపాయలకే మూడు పూటలు కడుపునిండా భోజనం పెట్టాలని ఆలోచన చంద్రబాబు నాయుడు బృహత్తర కార్యక్రమానికి అంకురార్పణ చేశారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు దాతలు ముందుకు వచ్చి నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను సైతం ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్లకు మించి జగన్ అడ్డుకున్నాడని, ముస్సోలిన్, హిట్లర్, ముషారఫ్ లాంటివారు అసూయపడే రీతిలో జగన్ పాలన సాగిందని మంత్రి తెలిపారు. ధనవంతులు మాదిరిగా పేదవాడు కడుపు నింపేందుకు రుచి శుచిగా అన్ని వసతులతో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుంటే జగన్ ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. పేదలు తినడానికి అన్ని వసతులతో భవనం అవసరం లేదని కాకా హెూటల్ సరిపోతుందని చెప్పిన జగన్ మరోసారి తన పెత్తందారితనం బయటపెట్టాడని, నిరుపేదలంటే ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని ఆరోజు చెప్పామని, ఇచ్చిన మాట ప్రకారం అన్నా క్యాంటీన్లు ప్రారంభించామని మంత్రి తెలిపారు. పాలకొల్లులో అన్నా క్యాంటీన్ ను గత ప్రభుత్వం మూసివేసిన రోజు నుండి ఇప్పటివరకు ఐదేళ్లు దాతల సహకారంతో నిర్వహిస్తూ పేదల ఆకలి బాధ తీరుస్తున్నామని, ఇందుకు సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు, అభినందనలు మంత్రి తెలియజేశారు. గత ప్రభుత్వం 14 లక్షలు కోట్లు అప్పులు మిగిల్చినా సంక్షేమానికి,అభివృద్ధికి లోటు లేకుండా ప్రజల ఆశయాలకు అనుగుణంగా మంచి ప్రజా పాలన అందిస్తామని మంత్రి తెలిపారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులు, వీరి కుటుంబ సభ్యులకు అందిస్తున్న ఉచిత భోజనాలు యధావిధిగా కొనసాగుతాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పురపాలక కమీషనరు బి.విజయ సారథి, డిఇ కె.రాజ్ కుమార్, టిపివో కె.వీరబ్రహ్మం, ఆర్వో ఏ.శ్రీనివాస రాజు, ఏఇలు యం.సాంబ శివుడు, జి.సతీష్, నాయకులు జీవి,పెచ్చేట్టి బాబు, ఉన్నమట్ల కబర్థి, బోణం చినబాబు, కోడి విజయ భాస్కర్, జక్కంపూడి కుమార్,కడలి గోపి, ఆరమిల్లి చిన్ని,పితాని వెంకట్, పినిశెట్టి శ్రీనివాస్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెనుమత్స రామభద్రి రాజు, పాలవలస తులసీ రావు, మేడిశెట్టి కేశవ, బొప్పన చిన్న, పీతల శ్రీనివాసు, వార్డు సచివాలయం, మున్సిపల్ సిబ్బంది, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జాయింట్ కలెక్టర్

# గా రాహుల్ కుమార్ రెడ్డి



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -16:** జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలను అగ్రగామిగా ఉంచేందుకు పక్కా ప్రణాళికతో కృషి చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ గా టి.రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరు సర్వీస్ ప్రారంభంలో అసిస్టెంట్ కలెక్టర్ గా పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో పనిచేశారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో సబ్ కలెక్టర్ గా పనిచేస్తూ పదోన్నతి పై నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గా వెళ్లారు. అక్కడ నుండి ఎన్నికల అనంతరం శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిగా బదిలీపై వెళ్ళగా, అక్కడ రెండు నెలల పనిచేసిన అనంతరం ఇటీవల జరిగిన ఐఏఎస్ ల బదిలీలలో జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడంతో బదిలీపై ఇక్కడికి వచ్చారు. జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లాగా పేరుగాంచిందని, వ్యవసాయ అనుబంధ రంగాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తా అన్నారు. రైతులకు ఇబ్బంది లేని విధంగా మద్దతు ధరతో ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని, పకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వ సహాయం అందజేయడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ అధికారులు ఈ-పంట నమోదులో వాస్తవ సాగుదారులను మాత్రమే నమోదు చేయాలని, కౌలు రైతుకు న్యాయం చేయాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ పంట నమోదులో తప్పులు లేకుండా ఉండాలన్నారు, ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలకు కృషి చేస్తామన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో వచ్చిన ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం అందజేయాలని, రెవెన్యూ, భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ కు పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు.

# పేదవారి ఆకలి తీర్చేందుకు జిల్లాలో

# అన్న క్యాంటీన్లు ఏర్పాటు: కలెక్టర్

### జిల్లాలో 8 చోట్ల అన్నా క్యాంటీన్ల ఏర్పాటు



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -16:** వైద్యం, విద్య, న్యాయం ఇతర అవసరాల నిమిత్తం వచ్చే పేదవారి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో మూడు క్యాంటీన్లను భీమవరం పట్టణంలో ఏర్పాటు చేసి నేడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలు ఆకలితో ఉండరాదనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు తదితర ప్రాంతాలకు పేద ప్రజలు వైద్యం, విద్య, తదితర పనుల కోసం వస్తూ ఉంటారని, వారు ఎక్కువ ఖర్చు పెట్టి ఆహారం కొనలేక ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో శుభ్రంగా, రుచిగా ఆహార పదార్థాలను తయారు చేసి ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అన్నాక్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరంలోని కొత్త బస్టాండ్ బుధవారం మార్కెట్, పాత బస్టాండ్, జువ్వలపాలెం రోడ్డు లో మొత్తం మూడు ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సామాన్యులందరికీ రూ.5/- లకే రుచి కలిగిన ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అన్న క్యాంటీన్లలో అందించడం జరుగుతుందని తెలిపారు. పేదలకు కడుపునిండా భోజనం పెట్టే ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సెప్టెంబరు నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. క్యాంటీన్ ప్రారంభం అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు అంజిబాబు, మాజీ రాజ్యసభ సభ్యురాలు సీతారామలక్ష్మి, తదితరులు ప్రజలకు అల్పాహారం వడ్డించి ప్రజలతో కలసి ఆహార పదార్థాలను స్వీకరించి రుచి చూశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, టీడీపి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, స్థానిక నాయకులు మెంటే పార్థసారధి, కోళ్ల నాగేశ్వరరావు, చెనమల్ల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, పొత్తూరి బాపిరాజు, గాదిరాజు తాతారాజు, ఎద్దు ఏసుపాదం, గంటా త్రిమూర్తులు, విజ్జురోతి రాఘవులు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ముచ్చకర్ల శివ, లంకి చిన్ని, తదితరులు పాల్గొన్నారు.



# సిబిఎస్ఈ సిలబస్ విద్యార్థులపై

# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి కలెక్టర్



**అమలాపురం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 16**

సీబీఎస్ఈ సిలబస్ అనుబంధ పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అధిక ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ హాస్టల్స్ నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సీబీఎస్సీ సిలబస్ అనుబంధ పాఠశాలల్లోని వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 55 బీసీ మరియు ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్లో ఎంతమంది పిల్లలు ఉంటున్నారు, హాస్టల్ల లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా , కాస్మోటిక్ చార్జీలు సమయానికి అందుతున్నాయా, హాస్టల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారా లేదా అన్న అంశాలపై అధికారులను ఆరా తీశారు. హాస్టల్లో పిల్లలందరికీ నాణ్యమైన భోజనమందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సీబీఎస్ఈ సిలబస్ అనుబంధ గురుకుల పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి పక్కా ప్రణాళికతో విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో జేడీ సోషల్ వెల్ఫేర్ జ్యోతిలక్ష్మి దేవి, డి ఈ ఓ కమల కుమారి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు



# మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ





● ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, సోము వీర్రాజు

**కాజులూరు,పెన్‌పవర్,ఆగస్టు16:** మండల పరిధిలోని కాజులూరు గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షులు సలాది వీరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని శుక్రవారం అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,బీజేపీ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెబంర్ సోము వీర్రాజు విగ్రహావిష్కరణ చేశారు.పార్టీ స్థాపనకు కృషిచేసిన వివిధనాయకుల చిత్రపటాలకు బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈసందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలోని కాజులూరు గ్రామంలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఏర్పటుచేసిన మండల అధ్యక్షులు సలాది వీరబాబు ఒక సామాన్యకార్యకర్తగా ఆ మహనీయుని విగ్రహం పెట్టడం అభినందనీయం అన్నారు.ఈవిధంగా వాజ్‌పేయి వ్యక్తిత్వాన్ని చాటిచెప్పడం కోసం ,ఆయన భావజాలాన్ని తెలిపేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నల్లమిల్లి అన్నారు.ఆయన కవితల్లో ఎక్కడ చూసినా జాతీయ వాదం, దేశభక్తి పెంపొందించే విధంగా ఉంటాయని ఆయన గుర్తుచేశారు.అలాగే ఆయన ప్రసంగాలు కూడా ఉంటాయన్నారు.అనంతరం నల్లమిల్లిని పార్టీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం సోము వీర్రాజు మాట్లాడుతూ వాజ్‌పేయి సమయంలో నదీ జలాలను అను సందానం చేస్తూ రైతాంగం కోసం ఎంతో కృషిచేయడం జరగిందన్నారు.అలాగే జాతీయ ప్రాజెక్టుల విషయంలో వాజ్‌పేయి సేవలు మరువలేనివని ఆయన గుర్తుచేశారు.బాలయోగి స్పీకర్‌గా ఉన్న సమయంలో ల్యాండ్ ఫోన్ వేయించు కోవాలంటే ఎంపీలకు,కూపన్ల సిస్టం ఉండేదని, అలాగే గ్యాస్ కనెక్షన్లు పొందాలన్న ఇలా కూపన్లు ద్వారా పార్టీ నాయకులకు ఆ సౌకర్యం కల్పించేవారని ఆయన గుర్తుచేశారు.అంతకు ముందు మేళ తాళాలతో బీజేపీ నేతలకు ఘనస్వాగతం పలికారు.పలువురు భారతీయ జనతాపార్టీ నేతలు వాజ్‌పేయి సేవలను కొనియాడారు.బాలికలచే కోళాటం,నృత్య ప్రదర్శన సభికులను ఆకర్షించింది. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, బీజేపీ కన్వీనర్ శంకరనారాయణ,కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు యాళ్ల దొరబాబు, వేటుకూరి సూర్యనారాయణ,కొప్పన లక్ష్మి,రొక్కాల సత్తిబాబు, నియోజకవర్గ, మండల, గ్రామ బీజేపీ నాయకులు ఎన్డీయే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం న్యాయం గెలిచింది.

**మండపేట. పెన్ పవర్. ఆగస్టు 16 :** విశాఖ స్థానిక సంస్థల ఏంఎల్ సి ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపిన మండపేట జేసియస్ ఇంచార్జీ యరమాటి వెంకన్నబాబు. విశాఖపట్నంలో వైఎస్ఆర్సీపీ కేడర్ అంతా ఒక్కటై నిలిచి విజయానికి పునాది వేసింది భవిష్యత్తులో ఇదే ఐక్య మత్యంతో ఇదే స్ఫూర్తితో కొనసాగుతూ ముందుకు సాగాలని అధిష్టానం పిలుపునిచ్చే అన్ని ప్రజా పోరాట కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఐకమత్యంగా ఉన్నాం కాబట్టి అధికార తెలుగుదేశం పార్టీ మెడలు వంచక తప్పలేదు ధర్మం న్యాయం గెలిచింది సంఖ్యాబలం లేనప్పటికి పోటీ పెట్టాలనే ఆలోచన రావడం ప్రలోభాలుకు తెరలేపడం వంటిది అలాంటి ఆలోచనని త్రిప్పి కొట్టిన వైసిపి అధిష్టాన వర్గానికి అధినాయకుడికి నా కృతజ్ఞతలు.



# ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న నకిలీలు

**గంగవరం ,పెన్ పవర్, ఆగస్టు 16:** ఆదివాసీల హక్కులను నకిలీ గిరిజనలు కాలరాస్తున్నారని, ఇందుకు అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని పలు ఆదివాసి సంఘాలకు చెందిన నాయకులు ఆరోపించారు .మండల కేంద్రమైన గంగవరంలో ఆదివాసీ సంఘాల నాయకుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షుడు వెదుళ్ళ లచ్చిరెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలపై మాట్లాడేందుకు నీతి అయోగ్ ద్వారా వై రామవరం గంగవరం మండలం నుండి గిరిజనుల పెద్దలను పంపించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించగా గంగవరం ఎంపీడీవో శ్రీనివాసులు తూర్పు కాపు కులానికి చెందిన పాము అర్జున కుటుంబాన్ని ఢిల్లీ పంపారన్నారు . ఆయన బీసీ మైనార్టీగా మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా పని చేశారని ,మొల్లేరు కోపరేటివ్ సొసైటీలో బీసీగానే అధ్యక్షుడుగా కొనసాగారన్నారు. అలాగే భార్య సూర్యకాంతం బీసీగానే జడ్పిటిసి గా పని చేశారని అటువంటి కుటుంబం కొండ కాపు కుల ధృవీకరణ పత్రం చూపి గిరిజనులకు అవకాశం వచ్చిన అవకాశాన్ని నకిలీ సర్టిఫికెట్తో చలామణి అవుతున్న కుటుంబాన్ని పంపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే డివిజన్లోని నకిలీ కుల ధృవీకరణ పత్రాలపై ఆదివాసి సంఘాలన్నీ ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఈక బుల్లి కొండల దొర ,కుంజం వెంకటేశ్వర్లు దొర ,సిద్ధు, సర్పంచులు కే లక్ష్మి, కె అక్కమ్మ, ఆముదాల బంధ ఎంపీటీసీ పండా ఆదినారాయణ, మాజీ ఎంపిటిసి బుల్లియమ్మ, వై రామవరం, అడ్డతీగల, రంపచోడవరం, దేవీపట్నం మండలాలకు చెందిన పలు ఆదివాసీల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏకహా మహొత్సవం



**రంగంపేట,పెన్ పవర్, ఆగస్ట్ 16:** మండల పరిధిలోని మర్రిపూడి గ్రామంలో అభయ ఆంజనేయ స్వామిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,మహాలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. శుక్రవారం గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి వారి 54వ ఏకహా మహొత్సవం సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం అదే గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించాలని మొక్కుకున్న మొక్కలు తెలుగుదేశం పార్టీ సోమన్న చౌదరి మొక్కు చెల్లింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయండి



\- చింతరేగుపల్లి,గుండుగూడెం,నిర్వాసితులు

**- పంచాయితీ సర్పంచ్,పిట్టారామారావు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగష్టు16:** వి.ఆర్.పురం మండలం చిన్న మట్టపల్లి పంచాయితీ పరిధిలోని చింతరేగుపల్లి,గుండుగూడెం,గ్రామాలు పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపులోఉండంతో
ఆర్ అండ్ ఆర్,సర్వే చేయడం జరిగింది.ఆర్ అండ్ ఆర్,సర్వే జరిగి సంవత్సరం కావస్తుంది.సర్వేలు జరిగిన గ్రామానికి డిప్యూటీ కలెక్టర్,సచివాలయం సిబ్బంది.నిర్వాసితుల గృహాలు సర్వేచేసినారు.ఆగృహాలకు వాల్యూ నేషన్ అయినది. నిర్వాసితులకు సంబదిత అదికారులు తెలిపారు.ఈ సమస్య ను చింతూరు ఐ.టి.డి.ఎ.ఆర్ అండ్ ఆర్, సెక్షన్,అధికారులు దగ్గరకు వెళ్లి తెలుసుకోవడంతో నిర్వాసితుల కొన్ని కుటుంబాల పేర్లు రిజక్టు అయినాయని,సంబదిత అధికారులు పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావుకు నిర్వాసితులకు తెలిపారు.చింతరేగుపల్లి,గుండుగూడెం,నిర్వాసితులకుటుంబాల మ్నొత్తం సంఖ్య 479 అధికారులు ఇచ్చిన లిస్టులో263 కుటుంబాలు లేకపోవడంతో గామాల ప్రజలు ఆదోళనలో పడారు.ఇకనైనా సంబదిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని,పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయండి,అంటూ నిర్వాసితులు,పంచాయతీ సర్పంచ్,పిట్టా రామారావు కోరారు.

# వికసిత్ ఆంధ్ర కోసం సమష్టిగా కృషి చేయాలి : కలెక్టర్ విజయ క్రిష్ణన్..

**కశింకోట పెన్‌పవర్,ఆగస్టు16:** వికసిత్ భారత్ లో భాగంగా వికసిత్ ఆంధ్ర 2047 కు సంబంధించిన రాబోయే 5 సంవత్సరాల (2024-29) జిల్లా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ..

అధునాతన పద్ధతులు వినియోగించడం ద్వారా ఇప్పుడు ఉన్న అభివృద్ధి, ఉత్పత్తులను పెంచవచ్చని, తద్వారా ఎకనామిక్ గ్రోత్ పెరుగుతున్ధన్నారు. జిల్లా యాక్షన్ ప్లాన్(2024-29) తయారులో అధికారులు విజన్ తో పనిచేయాలని, డాక్యుమెంట్స్ తయారు చేయడంతో పాటు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి నిర్ణీతమైన సమయంలో సమర్పించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్ తయారు చేసే విధానంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో చీఫ్ ప్లానింగ్ అధికారి జి.రామారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమీక్షా సమావేశంలో సంబందిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్ధవంతమైన చర్చకు వస్తే అందరికీ అవకాశం : స్పీకర్ అయ్యన్న

**(కాణిపాకం, రాయలసీమ పెన్‌పవర్,ఆగస్టు16:** సభా సంప్రదాయాలను, గౌరవాన్ని కాపాడుతూ అర్ధవంతమైన చర్చల్లో పాల్గొనేవారు ఏ పార్టీ వారికైనా అవకాశం ఇస్తామని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టం చేసారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఈరోజు సాయంత్రం కాణిపాకం వినాయక స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన విలేకరుల సమావేశంలో అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ%॥..

రాష్ట్రం అన్నిరంగాలలో ఉన్నత స్థితిలో ఉండేలా దీవించాలని భగవంతుని ప్రార్థించానని తెలిపారు. ఎందరో ప్రాణత్యాగాల ఫలంగా 78 ఏళ్ల క్రితం దేశానికి లభించిన స్వతంత్రాన్ని గుర్తు చేసుకుంటూ అభివృద్ధి పథంలో సాగడమే నిజమైన నివాళి అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గా తాను అర్ధవంతమైన చర్చ జరగాలని కోరుకుంటానని అన్నారు. అందుకోసం అన్ని పార్టీలకు సభ్యులు సభలో చర్చల్లో పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాడలన్నారు.

ఆ విషయంలో తాను మాట్లాడే అవకాశం ఇవ్వనని బయట వినవచ్చే ప్రచారాలను ఖండిస్తూ అందరికీ సమాన అవకాశాలు ఇస్తానని అన్నారు. కాకుంటే నా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటాన్ని తాను అనుమతించలేనని స్పష్టం చేసారు. సభా సంప్రదాయాలకు, గౌరవానికి భంగం కలిగించకుండా అర్ధ వంతమైన చర్చలకు అవకాశం ఇస్తానన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపెందుకు అందరూ కలిసి కృషి చేయాలన్నారు.

రాష్ట్ర అభివృద్ధి లో భాగంగా టెంపుల్ టూరిజం పాత్ర ఎంతో ఉంటుందని, ఆ దిశలో కూడా ఎక్కువ కృషి జరగాలని అన్నారు. తిరుమల దేవాలయం వల్లనే తిరుపతి ప్రాంతం అభివృద్ధి చెందినట్టు కాణిపాకం దేవాలయం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆశిస్తూ ఉన్నట్టు చెప్పారు. ఆలయానికి చేరుకున్న అయ్యన్న పాత్రుడు కు పూతలపట్టు శాసనసభ్యుడు డాక్టర్ మురళీ మోహన్ తదితర అధికార అనధికార ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించారు.

## హస్తినలో చంద్రబాబు.. కాసేపట్లో ఆ మంత్రితో భేటీ

**పెన్‌పవర్,ఆగస్టు16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు బయలుదేరారు. ఈ రెండు రోజుల పర్యటనలో ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీ కానున్నారు. కాగా, ఈరోజు సాయంత్రం ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు.. 7 గంటలకు జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. రాత్రి ఎంపీలతో విందు సమావేశంలో పాల్గొంటారు.

**పేపటి షెడ్యూల్..**

ఇక రేపు సాయంత్రం 4.30 గంటలకు ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. రేపు సాయంత్రం 6 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు నాయుడు సమావేశం అవుతారు. రేపు రాత్రి 7 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. ఏపీకి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై ఢిల్లీ పెద్దలతో చర్చలు జరపనున్నారు.

కాగా, చంద్రబాబు నాయుడు ఢిల్లీకి బయలుదేరకముందు ఆయనతో టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ సమావేశమయ్యారు. అమరావతిలో జరిగిన ఈ సమావేశంలో ఏపీలో పెట్టుబడుల అంశంపై వారు చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి గురించి మాట్లాడుకున్నారు.

# ఇక మీదట స్వర్ణాంధ్ర! విజన్ 2047 రూపకల్పనపై చర్చలు

### టాటా చైర్మన్‌తో చంద్రబాబు భేటీ

### పారిశ్రామిక అభివృద్ధికి స్పెషల్ ఫోకస్

### ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం

### టాస్క్ కో చైర్మన్‌గా చంద్రశేఖరన్

### ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్ విస్తరణపై మంతనాలు

**విజయవాడ: పెన్‌పవర్,ఆగస్టు16:** సీఎం చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ శుక్రవారం భేటీ అయ్యారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పెట్టుబడుల అంశంపై చర్చించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాధ్రప్రదేశ్-విజన్ 2047 రూపకల్పన అంశాలపై మాట్లాడారు. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో ఈ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు కానుంది. ఈ టాస్క్ ఫోర్స్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి ఉంటారు. ఇక టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో చైర్మన్‌గా ఉండనున్నారు.

**2047 విజన్ లక్ష్యంతో ...**

2047 నాటికి ఏపీని నెంబర్ 1 రాష్ట్రంగా నిలిపే లక్ష్యంతో విజన్ 2047 రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తోంది. దీనిలో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది. అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంస్థ ఏర్పాటులో టాటా గ్రూప్ భాగస్వామి కానుంది. ఇక విశాఖలో టీసీఎస్ డెవల్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఏపీలో ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్ విస్తరణ అంశాలపై టాటా గ్రూప్ చైర్మన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో సోలార్, టెలికమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై సీఎం చర్చించారు.

# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం..

## మండపేట అన్న క్యాంటీన్ ద్వారా ప్రతిరోజు 500 మందికి టిఫిన్లు భోజనాలు.

● ఏడిద రోడ్డులో అన్న క్యాంటీన్ పునఃప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ , ఎంపీ హరీష్



**మండపేట.పెన్ పవర్.ఆగస్టు 16 :** పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్ ప్రారంభించుకోవడం నేడు చాలా ఆనందంగా ఉంది. ఐదు రూపాయలకే ఉదయం టిఫిన్ మధ్యాహ్నం , సాయంత్రం భోజనం పెట్టడం జరుగుతుందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ అన్నారు. మండపేట ఏడిద రోడ్ లోని హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ భవనాన్ని ఎమ్మెల్యే , ఎంపీలు ప్రారంభించి స్వయంగా అక్కడ అందరికీ టిఫిన్ వడ్డించారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజ రైన ఎన్ డి ఏ ఓటమి నాయకులు కార్యకర్తలు తొలి రోజు టిఫిన్లు తిని రుచి చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి ఆకలిని తీర్చుడానికి 2014 నుండి 19 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని చెప్పారు. ఆ తరువాత 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కక్షగట్టి దుర్మార్గంగా ఈ క్యాంటీన్లను మూయించి వేశారని విమర్శించారు. పేదవాడికి ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం తినకుండా చేశారని మండిపడ్డారు. పేదవాడికి కూడు, గుడు, గుడ్డ కల్పించాలన్న ఉద్దేశంతోనే ఆనాడు అన్న ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఆ సంకల్పంతోనే నేడు మరల అన్న క్యాంటీన్లను పున ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతిరోజు మండపేట క్యాంటీన్లో 500 మందికి ఇక్కడ భోజనం టిఫిన్లు పెట్టడం జరుగుతుందని చెప్పారు. అలాగే క్యాంటీన్ లో ఏవైనా సమస్యలు ఉండి తెలియజేస్తే వాటిని తాను పరిష్కరిస్తానని అన్నారు. అలాగే ఎంపీ హరీష్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ క్యాంటీన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వేగుళ్ల లీలాకృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ , టిడిపి నాయకులు నల్లమిల్లి వీర్రెడ్డి , వాకచర్ల గుప్తా , ఎరగతపు బాబ్జి , గడి రాంబాబు , తదితరులు పాల్గొన్నారు

## వాడపల్లి అభివృద్ధి మనందరి బాధ్యత : ఎమ్మెల్యే బండారు





**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 16:**కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి ఆలయాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి వాడపల్లి చందన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, పవిత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన యాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన అర్చక స్వాముల క్వాటర్స్, సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులను ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. గ్రామంలోని ఏటి గట్టు వద్ద లోల్ల వరకు నిర్మిస్తున్న రహదారికి శంకుస్థాపన చేసి,శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఎందరో భక్తులు స్వామి వారి మీద అచంచల విశ్వాసంతో వాడపల్లి వచ్చి ఏడు శనివారాల మొక్కులు చెల్లించుకుంటున్నారని అన్నారు. తిరుమల తరువాత కోనసీమ తిరుపతిగా వాడపల్లి అంతటి ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్రం మీద ఉండాలన్నారు. వాడపల్లి ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో వాడపల్లిని ఐకానిక్ ఆధ్యాత్మిక కేంద్రంగా మారుస్తామన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్) కాయల జగన్నాధం, కరుటూరి నరసింహారావు, చిలువూరి సతీష్ రాజు, ధరణాల రామకృష్ణ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే విద్యుత్ సరఫరా కు అంతరాయం

**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 16 :** విద్యుత్ లైన్ల మరమ్మతులు, జంగిల్ కటింగ్ కోసం శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని రంపచోడవరం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహమ్మద్ యూసఫ్ తెలిపారు.

ఉదయం 8 గంటల నుండి ఒంటి గంట వరకు వై రామవరం, అడ్డతీగల, రాజోవమంగి మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

● ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 16.**గ్రామాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహేంద్రవాడ గ్రామంలో పలు కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ మహేంద్రవాడ గ్రామం గత ఐదేళు ళ్లగా కరెంటు విషయంలో లోఓల్టేజ్ మరియు తరచూ విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నా వైసిపి పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనపర్తి సబ్ స్టేషన్ పరిధిలో మహేంద్రవాడ చివరి గ్రామం కావడమే సమస్యకు ప్రధాన కారణం అని తెలుసుకుని మహేంద్రవాడ లైనుని కొమరిపాలెం 11 %ఖ౦% సబ్ స్టేషన్ కి మార్పించడానికి అధికారులతో మాట్లాడి ఉన్నతాధికారులతో అనుమతులు పొంది అంచనాలను రూపొందించి వారం రోజుల్లో సమస్యను తీర్చగలిగామన్నారు.

ఈరోజు మహేంద్రవాడ గ్రామానికి సంబంధించి ఏపీ ఈపీడీసీఎల్ ఇంటర్ లింకింగ్ లైన్ టు మహేంద్రవాడ రూ 6.50 లక్షల అంచనాతో పూర్తి చేసిన పనిని ప్రారంభించడం జరిగిందన్నారు. మహేంద్రవాడ గ్రామం దుప్పలపూడి సబ్ స్టేషనుకి శివారులో ఉండటంతో తరచూ పవర్ అంతరాయాలు, లో ఓల్టేజ్ ఇబ్బందులు రావడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.మౌలిక వసతుల కల్పన కోసం నేడు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. మార్కండేయపురంలో కూడా ఇదే విధమైన కార్యక్రమం చేపట్టాము. మండలంలో మూడు నాలుగు చోట్ల సమస్యలు ఉన్నాయి. అనపర్తి ప్రాంతంలో ఇండస్ట్రీస్ ఎక్కువ ఉండటం చేత పవర్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. వాటన్నింటినీ సత్వరమే పరిష్కరిస్తామని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమినేతల పాల్గొన్నారు.



## ఢిల్లీలో ఇరిగేషన్ అధికారులతో రాష్ట్ర మంత్రి నిమ్మల సమీక్ష



● పోలవరం ప్రాజెక్టు పురోగతి, అనుమతులపై మంత్రి చర్చ

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -16:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో శుక్రవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యూఢిల్లీ పయనమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర జల వనరుల మంత్రిత్వశాఖ కార్యాలయంలో కార్యదర్శి దేవ శ్రీముఖర్జీని మంత్రి నిమ్మల రామానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛంను అందించారు. అనంతరం జల వనరుల శాఖ ముఖ్య అధికారులతో సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతికి సంబంధించి రావలసిన అనుమతులపై సమీక్ష నిర్వహించారు. త్వరితంగా అనుమతులు ఇప్పించాలని మంత్రి రామానాయుడు కోరారు. రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్, ఈఎన్ సి. ఎం వెంకటేశ్వరరావు ఆయన వెంట ఉన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపాయ్ చిరస్మరణీయుడు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు16 :** దేశాభివృద్ధి ,సమాజ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేసిన భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయ్ చిరస్మరణీయుడని బిజెపి జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ అన్నారు.భారత రత్న డాక్టర్ ఎ బి వాజపేయి వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం లో కొల్లా శ్రీనివాస్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి ,మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా జాతీయ రహదారులు నిర్మాణం,సాంకేతిక రంగం అభివృద్ధి,నిరుపేదలకు అంత్యోదయ అన్న యోజన పథకం అమలు, అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచానికి భారత్ శక్తిని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అటల్ జీ అని కొనియాడారు. అటల్ జీ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని వికసిత భారత్ సంకల్పం తో సంక్షేమ, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోగుల అఖిల,భేరి గణేష్, అడబాల సాయి,పైడిసెట్టి శ్రీనివాస్,గిడియాల ప్రసన్న,కొల్లా మణికంఠ, చిట్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశాన్నంటిన పూల ధరలు
## ఇతర రాష్ట్రాల నుంచి భారీగా దిగుమతులు



**బ్యూరో రిపోర్టు పెన్‌పవర్, కోనసీమ ఆగస్టు 16:**అదిరిపోయే వివాహాది శుభముహూర్తాలు.. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే శ్రావణ శుక్రవారం వ్రతాలు.. దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలు. ఇవన్నీ ఒకేసారి వస్తే పువ్వులకు ఉండే డిమాండ్ మాటల్లో చెప్పలేము. ప్రస్తుతం అదే జరిగింది. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్ అమ్మకం, కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. అదేవిధంగా కోనసీమ జిల్లాలో రావులపాలెం ఆత్రేయపురం ఆలమూరు కొత్తపేట ప్రాంతాల్లో పూల సాగు అధికంగా ఉంటుంది .ప్రస్తుత సీజన్లో పూల దిగుబడులు అంతగా ఉండవు. ఇటీవల వచ్చిన వరదలకు కూడా పూల తోటలో దెబ్బతిన్నాయి. అందుకనే కర్ణాటక, తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో ఉండే బంతి, చామంతి, గులాబీ వంటి రకాలను టన్నులు కొలది ఈ మార్కెట్ కు దిగుమతి చేసుకున్నారు. అలాగే వివాహాది శుభకార్యాలకు కావలసిన డెకరేషన్ పువ్వులను బెంగళూరు ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా ఈ మార్కెట్ కు తీసుకువచ్చారు. గురువారం స్వతంత్ర దినోత్సవ వేడుకలతో పాటు బలమైన వివాహా ముహూర్తం ఉండడంతో ఈ పూలకు ఎక్కడలేని డిమాండ్ వచ్చింది. అంతేగాక శ్రావణ శుక్రవారం కు అవసరమైన పూల కొనుగోలుకు కూడా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల నుంచి కొనుగోలుదారులు వచ్చి పూలను కొనుగోలు చేసి తీసుకెళ్లారు. అలాగే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుంచి కొనుగోలుకు వ్యాపారంలో తరలివచ్చారు. అంతేగాక ఆర్డర్లపై స్థానిక పూల వ్యాపారులు ఆర్టీసీ బస్సులు ద్వారా ఎగుమతులు చేపట్టారు. ఇటీవల వచ్చిన వరదలు వల్ల కడియం, ఆలమూరు,ఆత్రేయపురం మండలాలలో లంక ప్రాంతాల్లో సాగయ్యే కనకాంబరం, లిల్లీ, మల్లి, జాజులు, గులాబీ వంటి పూల పంటలకు నష్టం వాటిల్లింది. అందువల్ల ప్రస్తుత సీజన్లో వాటి ధరలు మరింత అధికమయ్యాయి. బుధవారం కడియపులంక పూల మార్కెట్లో పూల ధరలు ఈ విధంగా ఉన్నాయి.గురువారం ఉదయం నుంచి అదే ధరలు పలుకుతున్నాయి. చామంతి కేజీ రూ.250, వైట్ చామంతి రూ.300,బంతి రూ.50 నుంచి 80, కనకాంబరాల బారు రూ. 300 నుంచి 450, గులాబీ రూ.180, జాజులు రూ.1200, లిల్లీ రూ. 500, మల్లి రూ. 1500,హైబ్రిడ్ గులాబీ కట్ట రూ.250 పలికాయి.

## ఘనంగా ప్రారంభమైన ముంగర్లమ్మ జాతర....

శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయానికి పోటెత్తిన భక్తులు...





**కిర్లంపూడి, పెన్ పవర్ ఆగష్టు 16 :**
వేలంక గ్రామ దేవత ముంగర్లమ్మ జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని పచ్చిపులతో నిర్వాహకులు అలంకరణ చేయడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 1952 లో గుడి నిర్మాణం జరిగిన దగ్గర నుంచి 72 సంవత్సరాల పాటు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు, ముంగర్లమ్మ యూత్ సభ్యుల సహకారంతో అమ్మవారి జాతర కార్యక్రమాలను చేయడం జరుగుతుందని ప్రతి శ్రావణ మాసంలో అమ్మవారి జాతర కార్యక్రమం గరగలతో ఊరేగింపు జరగి అమ్మవారి పాన్పు వేయించి మూడు తోరణాలు దాటే ప్రతిరోజు అమ్మవారి ఊరేగింపు జరుగుతుందని ఈ విధంగా 11 రోజులు పాటు అమ్మవారి జాతర పండగ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 24వ తేదీన అమ్మవారి జాగరణ కార్యక్రమం 25న అమ్మవారి పండుగ కార్యక్రమం 26వ తారీఖున భారీ స్థాయిలో అన్నదాన సంతర్పణ నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు తెలిపారు.

## పగలు, రాత్రులు ఉక్కపోత - ఉదయం పొగ మంచు

**వై రామవరం, పెన్ పవర్,ఆగస్టు 16 :** పగలు, రాత్రులు ఉక్కపోత, ఉదయం పొగ మంచుతో ఏజెన్సీలో జనాలు విచిత్రమైన పరిస్థితిలు ఎదుర్కొంటున్నామని అంటున్నారు.



గత వారం రోజుల నుండి ఏజెన్సీలో ఉక్క పోతతో జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు. ఉదయం ఏడు గంటలైనా పొగ మంచు తొలగక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 20 రోజుల ముందు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న జనం ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో ఉక్క పోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా ఇటువంటి పరిస్థితులు ఆసన్నమయ్యాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇక పేదవారికి ఆకలి బాధలుండవ్





- అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవంలో
- ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్
- నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలి
- కమిషనర్ భావన ఐఏఎస్

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 16 :**పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం తిరిగి అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామమని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో వివేకానంద పార్కు వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్వయంగా కొందరికి టిఫిన్ వడ్డించారు. రూ.ఐదుకే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గత వైసీపీ ప్రభుత్వం వీటిని పూర్తిగా మూసేసి.. ప్రజలకు దూరం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏయే ఆహారం అందిస్తున్నారు? మెనూ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ భావన ఐఏఎస్ అన్న క్యాంటీన్‌లోని ఏర్పాట్లను పరిశీలించారు. క్యాంటీన్లకు ఆహారాన్ని సరఫరా చేసే అక్షయపాత్ర ఫౌండేషన్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్న క్యాంటీన్లకు ఆహారాన్ని సరఫరా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లలో టిఫిన్ చేసేందుకు వచ్చిన వారితో ముచ్చటించారు. టిఫిన్ ఎలా ఉంది? రుచి బాగుందా? అని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ భావన ఐఏఎస్ మీడియాతో మాట్లాడారు. కాకినాడ నగరంలో వివేకానంద పార్కుతో పాటు రమణయ్యపేట బోట్‌క్లబ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, సంత చెరువు, డెయిరీ ఫారమ్ వద్ద, అన్నమఘాటీ సెంటర్ వద్ద అన్న క్యాంటీన్లను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఇలా మొత్తం ఐదు చోట్ల అన్న క్యాంటీన్లను ప్రారంభించినట్టు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఈ పి.సత్యకుమారి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, స్మార్ట్ సిటీ, ఇంజినీరింగ్, ఆరోగ్యశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికీ పూజఫలం దక్కాలి

- వరలక్ష్మీ వ్రతమాచరించిన మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 16 :**జగన్మాత అయిన శ్రీ మహాలక్ష్మి దేవి కరుణ ఉంటే ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందన్న భావన మొదటి నుండి తెలుగు ప్రజల్లో ఉన్న కారణంగానే విష్ణువుకి అత్యంత ప్రీతికరమైన ఈ శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించి మహాలక్ష్మిని ఆరాధిస్తారని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు తెలిపారు. వలసపాకలలోని తమ నివాసంలో మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి నేడు వరలక్ష్మి వ్రతం కావడంతో అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వరలక్ష్మి వ్రతం కావడంతో ఇక ప్రతి ఇల్లు పండుగ శోభతో కళకళలాడుతోందని , పెళ్లికాని మహిళలు వరలక్ష్మివ్రతాన్ని చేస్తే త్వరగా పెళ్లిళ్లు జరుగుతాయని, పెళ్లయిన మహిళలు వరలక్ష్మివ్రతాన్ని చేస్తే సౌభాగ్యం సిద్ధిస్తుందని వ్రతాన్ని నిర్వహిస్తారని తెలిపారు. వరలక్ష్మీ వ్రతమాచరించే ప్రతీ ఒక్కరికీ పూజఫలం దక్కాలని ప్రతీ కుటుంబం ఆయురారోగ్యాలు లతో,అష్టైశ్వర్యాలతో తూలతూగలని ఆకాంక్షించారు.అనంతరం కార్యకర్తల ఇండ్లలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మివ్రతాల్లో పాల్గొనివ్రతమాచరించారు.ఒకరికొకరు వాయినాలు సమర్పించుకుని ఇచ్చినమ్మ వాయినం, పుచ్చుకుంటినమ్మ వాయినం అంటూ ఆశీర్వచనం పొందారు.

## అనుకున్న లక్ష్యానికి చేరువ కావాలి

- మెప్మా అధికారులతో కమిషనర్ భావన ఐఏఎస్



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 16 :**స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరు చేసే రుణాలు మరియు వీధి వ్యాపారులు,చిన్న తరహా వ్యాపారాలు చేసుకునే వారికి పీఎం స్వా నిధి పథకం ద్వారా అందజేసే రుణాల లక్ష్యాన్ని పూర్తి చేసేలా చూడాలని మెప్మా అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. శుక్రవారం కమిషనర్ తన ఛాంబర్‌లో మెప్మా అధికారులతో పలు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహిళా స్వయం సహాయక సంఘాలకు సంఘాలకు అందజేయాల్సిన రుణ లక్ష్యాలపై చర్చించారు. బ్యాంకు లింకేజీకి సంబంధించి ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి వెయ్యి సంఘాలకు రూ.40 కోట్ల లక్ష్యం కాగా, ఆగస్టు 2024 నాటికి 362 సంఘాలకు రూ.41.41 కోట్ల లక్ష్యానికి చేరుకున్నామని మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా హెడ్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రసాద్ ఇన్చార్జి టీపీఆర్ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 16:**ప్రతి పేదవానికి కూడు, గూడు, గుడ్డ కల్పించాలనే ఉద్దేశ్యంతో పార్టీ స్థాపించి, రూ.2 కిలో బియ్యం పథకం ప్రారంభించడం జరిగిందని, ఎన్టీఆర్ సిద్ధాంతంతో 2014-2019 సంవత్సరాల మధ్యలో అన్నా క్యాంటీన్ల పేరుతో పేదల కడుపు నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కొవ్వూరు బస్టాండ్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ఉదయం టిఫిన్ పేదలకు స్వయంగా వడ్డించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్టీ రామారావు రాజకీయాల్లోకి వచ్చారని, పేద ప్రజలకు తిండి, బట్ట, గృహము ఖచ్చితంగా ఉండాలి అని ఎన్టీఆర్ చెప్పేవారని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. ఆ స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయుడు క్యాంటీన్లు ప్రారంభించి పేదలు ఆకలని తీర్చారని, కానీ తదుపరి ఏర్పడిన ప్రభుత్వం కక్షపూరితమైన రాజకీయం చేసి గత ఐదేళ్లలో పేదలను పట్టించుకోలేదని ఎమ్మెల్యే అన్నారు. మరలా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్న క్యాంటీన్లు ఇచ్చిన మాట ప్రకారంగా ప్రారంభించడం జరిగిందని, ప్రతి పేదవాడు కడుపు నింపడమే కూటమి ప్రభుత్వం ఆశయం అని ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డానియేలు జోసఫ్, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 16 :** శ్రావణ మాసం రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ ఆలయాలు, నివాసగృహాల్లో లక్ష్మీపూజలు నిర్వహించారు. ఆలయాలు భగవన్నామస్మరణలతో మారుమ్రోగాయి. ఆలయాల్లో కుంకుమార్చనలు, అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. సకల శుభాలు, ఐశ్వర్యం కలగాలని రోజంతా ఉపవాసం ఉండి భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవతను ఆరాధించారు.

## ద్వారంపూడి అక్రమాలపై చర్యలు చేపట్టాలి

- ఎస్పీకి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 16:** కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, అతని అనుచరుల ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో ఎన్నో అక్రమాలు, దౌర్జన్యాలు ఆకృత్యాలకు దిగారని వారిపై ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్కు వినతిపత్రం అందించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విక్రమ్ పాటిల్కు వినతి పత్రం అందించి గడచిన ఐదేళ్ల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి అతని అనుచరులు చేసిన ఆకృత్యాలు దౌర్జన్యాలపై తెలియజేశారు. అనంతరం వనమాడి జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ 2020 జనవరిలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి బాలాజీ చెరువు సెంటర్లో జరిగిన ఒక సభలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ పై పరుష జాలంతో అనవసర వ్యాఖ్యలు చేశారన్నారు. దీనిపై తాము అప్పుడు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే 2021 అక్టోబర్లో జిల్లా టీడీపీ కార్యాలయంలో సమావేశం జరుగుతుండగా ద్వారంపూడి మనుషులు, రౌడీషీటర్లు, వాళ్ళ అనుచరులు గుంపులుగా వచ్చి తమ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమ్మారెడ్డి పట్టాభితో పాటు పలువురు నాయకులపై దాడి చేసి విధ్వంసం చేయించారన్నారు. చర్యలు తీసుకోవాలని అప్పుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అలాగే 2019 నవంబర్లో సంజయ్ నగర్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన మూడు ఇల్లులను ద్వారంపూడి మనుషులు సుమారు పదిమంది వచ్చి జెసిబితో కూల్చి ధ్వంసం చేశారన్నారు. వారిని అరెస్ట్ చేయాలని పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్లేదన్నారు. అలాగే కాకినాడ సినిమా రోడ్లో ఉన్న సంత చెరువు వద్ద కౌన్సిల్ తీర్మానం చేసి దివంగత నేత ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయగా 2023లో ద్వారంపూడి అతని అనుచరులు జొన్నాడ చినబాబు, సుంకర విద్యాసాగర్, మల్లిపాముల గణపతి, బల్ల సూరిబాబు బొందు దీపక్ వంటి రౌడీషీటర్లు, దుండగులు కలిసి ఎన్టీఆర్ విగ్రహాన్ని కూల్చే ప్రయత్నం చేయగా తమకు తెలిసి అడ్డుపడితే అర్ధరాత్రి దౌర్జన్యంగా వేరే చోటికి మార్చారన్నారు. ఎన్టీఆర్ విగ్రహ అవమానం చేసిన ద్వారంపూడి వాళ్ళ అనుచరులపై ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని చెప్పారు. ఈ అక్రమాలకు, దౌర్జన్యాలకు సంబంధించిన ఆధారాలను, వీడియో క్లిప్పింగ్లను, పత్రికా ప్రతులను, పెన్ డ్రైవ్ ద్వారా జిల్లా ఎస్పీకి అందించినట్లు ఎమ్మెల్యే వనమాడి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు ఒమ్మి బాలాజీ, బోళ్ళ కృష్ణమోహన్, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పేద వర్గాల ఆకలికి ఫుల్ స్టాప్ పెట్టాం





- కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోపే హామీని నిలబెట్టుకున్నాం
- శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 16 :**అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పేద వర్గాల ప్రజల ఆకలికి ఫుల్ స్టాప్ పెట్టిందిని, ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చిందని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. శుక్రవారం కాకినాడ సిటీ నియోజకవర్గం నందు ఏర్పాటుచేసిన జగన్నాధపురం అన్నమ్మగాటి సెంటర్, సంత చెరువు సెంటర్, డైరీ ఫారం సెంటర్ మరియు కుళాయి చెరువు వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను కూటమి నేతలతో కలిసి కొండబాబు ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.

అన్న క్యాంటీన్ లలో ప్రజలకు స్వయంగా ఉదయం అల్పాహారం వడ్డించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్న క్యాంటీన్ వెబ్ సైట్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టోకెన్ జారీ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్న క్యాంటీన్ల హామీ నిలబెట్టుకుందని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించి 15 రూపాయలకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి టిఫిన్ అందించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని, 2024 ఎన్నికల సమయంలో బాబు సూపర్-6 హామీలతో పాటు అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేస్తామని హామీ ఇవ్వడం జరిగిందిని, అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ల ఏర్పాటు హామీని నిలబెట్టుకున్నామని,జగన్ రెడ్డి పాలనలో ఒకే ఒక్క సంతకంతో అన్న క్యాంటీన్లను మూసే వేసి పేద వర్గాలకు అందుతున్న అన్నాన్ని లాక్కున్నాడని, రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్సీ సత్యకుమారి, మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల్ కుమార్, పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, గడ్డం పూర్ణ, సంఘాన్ని నాగూర్, కోపనాతి నాగ కుమారి, తుమ్మల సునీత రమేష్, తాజుద్దీన్, గదుల సాయిబాబా, కోడూరు కుమార్ స్వామి, బంగారు సత్యనారాయణ, రెడ్డనం సత్తి బాబు, అమలుకంటి బలరాం, పొంగా బుజ్జి, రిక్క లక్ష్మి, ఎరుపిల్లి రాము, చొడుపల్లి సతీష్, మూగు రాజు, అంబటి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ను ఆదాయ వనరుగా మార్చుకోండి... ఎమ్మెల్యే నల్లమిల్లి...



**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 16.**ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందని వాటిని వినియోగించుకుని విద్యుత్తును ఆదా చేయడంతో పాటు ఆదాయ వనరుగా మార్చుకోవచ్చునని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రప్రథమంగా అనపర్తి మండలం మహేంద్రవాడలో డాక్టర్ కృష్ణారెడ్డి ఇంటిపైన ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ ని శుక్రవారం ప్రారంభించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ

సబ్సిడితో తమ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుని తమ ఇంటికి కావలసిన పవర్ జనరేట్ చేసుకుని మిగిలింది ఏపీ ఈపీడీసీఎల్ కి విక్రయించేలా కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి సబ్సిడీ కూడా ఉందన్నారు.

ఒక కిలోవాట్ కి రూ 55 వేలు ఖర్చు అవుతుంటే ప్రభుత్వం 30 వేలు రాయితీ ఇస్తుంది. రెండు కిలోవాట్ లకు రూ 1,05,000 అవుతుంటే రూ 60,000 సబ్సిడీ అదే మూడు కిలోవాట్ లకు రూ 1,52,000 ఖర్చుకి రూ 78,000 సబ్సిడీ ఇస్తున్నారు. దీనికి బ్యాంకులన్నీ లోన్ ఇచ్చే విధంగా కేంద్రం ఏర్పాటు చేసిందని దీనిని గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎటపాక ఎంపీడీవో గా బాపన్న.......



**ఎటపాక, పెన్ పవర్ ,ఆగస్టు 16:**ఎటపాక ఎంపీడీవో గా బాపన్న దొర, అదనపు బాధ్యతలు శుక్రవారం చేపట్టారు .ప్రస్తుతం బాపన్న దొర వై రామవరంలో ఎంపిడివో ఎఫ్ ఏ సి లో పని చేస్తున్నారు. మండల అభివృద్ధి కి తోడ్పడతమన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 16 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ చేబ్రోలు రామ్మోహనరావు, ఆలయ సిబ్బంది, వేద పండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో దివ్యాంగుల పెన్షన్ల పై అధికారులతో సమీక్షించిన కలెక్టర్





**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 16:**పూర్తిగా మంచానికే లేదా వీల్ చైర్ కు పరిమితమైనట్లు సర్టిఫికెట్లు పొంది అధిక మొత్తంలో పెన్షన్లు పొందుతున్న వ్యక్తులను పునః పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ లో జిల్లాలో దివ్యాంగులకు అందిస్తున్న పెన్షన్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పూర్తి అంగవైకల్యం కలిగి మంచానికి లేదా కుర్చీలకే పరిమితమైనట్లు సదరం/ మెడికల్ బోర్డుల ద్వారా సర్టిఫికెట్లు పొంది , లేక ఎటువంటి సర్టిఫికెట్ లేకుండా అధిక మొత్తంలో 15000 రూపాయలు పింఛన్ అందుకుంటున్న వ్యక్తులు 668 మంది ఉన్నారన్నారు. వీరిలో కొంతమంది అతి తక్కువ అంగవైకల్యం కలిగి ఉన్నప్పటికీ పూర్తి అంగవైకల్యం కేటగిరీలో 15000 రూపాయలు పెన్షన్లు పొందుతున్నారని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో 5 రీ అసెస్మెంట్ మెడికల్ టీములను ఏర్పాటుచేసి 15000 పెన్షన్లు పొందుతున్న కేసులను పునః పరిశీలిస్తున్నా మన్నా రు. ఒక్కో రీ అసెస్మెంట్ మెడికల్ టీములో ఒక ఆర్థోపెడిషియన్, ఫిజీషియన్, మెడికల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. పునః పరిశీలన తర్వాత సంబంధిత వ్యక్తులు పూర్తి అంగవైకల్యం కలిగి మంచానికే లేదా కుర్చీలకే పరిమితమైన నిర్ధారణ అయినట్లయితే అదే కేటగిరీలో పింఛన్లు అందించాలని, సాధారణంగా అంగవైకల్యం కలిగి నడవగలిగే స్థితిలో ఉంటే 6000 పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు నెలాఖరులోపు పునః పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో దుర్గారావు దొర, పిడి డిఆర్డిఏ డాక్టర్ శివశంకర ప్రసాద్, డి సి హెచ్ ఎస్ కార్తీక్, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

## శాస్త్రీయ విధానం ద్వారా వరి నాట్లు వేస్తే అధిక దిగుబడి



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 16 :** శాస్త్రీయ విధానం ద్వారా వరి నాట్లు వేస్తే దిగుబడి పెరుగుతుందని జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏ డి ఏ భ్రమరాంబ సూచించారు. గొల్లలగుంట గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. పొలం గట్లపై బంతి మొక్కలు నాటడం ద్వారా కొన్ని రకాల కీటకాల వ్యాప్తిని నివారించవచ్చన్నారు. వరి పంటకు రసాయన ఎరువులు, పురుగు మందులు వేసి పండించడంతో వాటి అవశేషాలు పంట ఉత్పత్తుల్లో ఉండి వాటిని తిన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. అందువల్ల ప్రభుత్వం సేంద్రియ సాగును చేపట్టాలని సూచిస్తుందని మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ రైతులకు తెలియజేశారు. రైతులు బీజామృతము లేదా సూడోమోనాస్ తో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. నాట్లకు ముందు నారును బీజామృతము లేదా సూడోమోనాస్ తో శుద్ధి చేస్తే తెగుళ్ల ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లలగుంట వ్యవసాయ సహాయ సహాయకులు డి.రఘు, రైతులు పాల్గొన్నారు.

## రాములోరి భూమిలో రగడ...



**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 16:**ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తమ పట్నం గ్రామం లో్న భద్రాద్రి రామాలయానికి చెందిన భూముల్లో కొందరు అక్రమంగా ఇళ్లను నిర్మిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు శుక్రవారం ఆలయ భూముల్లో చేపడుతున్న అక్రమ కట్టడాలను అడ్డుకున్నారు. అధికారులపై అక్రమార్కులు ఎదురు తిరగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. వెనువెంటనే స్థానిక ఎమ్మార్వో, మరియు స్థానిక ఎస్ఐ పార్థసారధి మరియు పోలీస్ బలగాలు ఘర్షణ ప్రాంతానికి చేరారు, ఎటువంటి అల్లర్లు జరగకుండా అధికారులను అక్కడ ఉన్నటువంటి స్థానిక ప్రజలను సముదాయించారు, అనంతరం స్థానిక ప్రజలు తాము గత కొన్నేళ్లుగా అక్కడ నివాసం ఉంటున్నామని, ఇప్పుడు ఉన్నటువంటి నివాసానికి గ్రామపంచాయతీ ఇంటి రసీదు పన్ను, అలాగే కరెంటు బిల్లు తమకు అన్ని అధికారికంగా ఉన్నాయని , తామున్నటువంటి ప్రాంతంలో పాకలను తీసి రేకులు వేసుకుంటుండగా అధికారులు వచ్చి ఇలా గొడవలు పెట్టడం సరికాదని తక్షణమే గిరిజనులమైన మాకు పట్టాలు ఇచ్చి నిర్మాణానికి సహకరించాలని ప్రభుత్వాన్ని అక్రమ దారులు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం పూజలు



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -16:**వరలక్ష్మి వ్రతం పండుగ పురస్కరించుకుని శుక్రవారం మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పోడూరు, పాలకొల్లు, యలమంచిలి మండలాల్లో కనకదుర్గమ్మ అమ్మ వాళ్ళ ఆలయాలు ఉదయం నుంచి కిక్కిరిశాయి. అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పాలకొల్లు పట్టణం యడ్లబజారులో కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారికి టిడిపి పాలకొల్లు నియోజకవర్గం పెనుమదం గ్రామానికి చెందిన దేవరపు దొరబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అర్చకులు నుంచి ఆశీర్వాదం పొందారు.

## అప్పన్నదొరను సత్కరించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 16:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) అధ్యక్షులు మండపాక అప్పన్న దొర పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా అప్పన్నదొరను ఎమ్మెల్యే నెహ్రూ సత్కరించారు. అలాగే ప్రముఖ పారిశ్రామిక వేత్త కర్రి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలు సాలువాలతో సత్కరించి వేద పండితుల ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, అనుకుల శ్రీకాంత్, బుర్రి సత్తిబాబు, దాపర్తి సీతారామయ్య, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు, సర్పంచ్ బచ్చల నాగరత్నం సుధీర్, పిల మహేష్, రాయి సాయి, బద్ది సురేష్, తుమ్మల కిషోర్, ఆనంద్, హరి గోపాల్, మోరుకుర్తి రాజు, వైభోగుల శ్రీనివాస్ యాదవ్ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లె తోట ఆశ్రమ పాఠశాల సమస్యలను పరిష్కరించాలి గిరిజన సంఘం.



**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 16:** మల్లెతోట ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకమును అమలు చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ డిమాండ్ చేశారు.

శుక్రవారం నాడు గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మండల బృందం కారం సుబ్బారావు, ధర్మల వీరభద్రం మల్లె తోట గ్రామంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోనడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆశ్రమ పాఠశాలలో రన్నింగ్ వాటర్ సమస్య తీవ్రంగా ఉందని కనీసం మరుగుదొడ్లకు నీటిని బకెట్లతో మోస్తున్నామని 120 మంది విద్యార్థులు ఉంటే రెండు లెట్రిన్ గదులు మాత్రమే వర్క్ చేస్తున్నాయని రన్నింగ్ వాటర్ లేకపోవడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాఠశాల ఆవరణంలో మోటర్ వాటర్ ట్యాంకులకు సక్రమంగా కనెక్టింగ్ లేకపోవడం వల్ల వాటర్ అందుబాటులో ఉండడం లేదని అన్నారు. అంతే కాకుండా వంటగదిలకు డైనింగ్ రూములకు సైతం వాటర్ అందుబాటులో లేదని ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తరగతి గదులలో ఉపాధ్యాయులు బోధన సౌకర్యం కోసం ఐఎఫ్బి ప్యానల్ టీవీలను గదులలో ఉంచడం జరిగినదని వాటికి అనుబంధంగా గ్రీన్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులకు కరెంటు లేకపోతే ఉపాధ్యాయులు బోధించుటకు తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని తక్షణమే తరగతి గదుల్లో గ్రీన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. మల్లె తోట గ్రామంలో ఆశ్రమం పాఠశాలకు చదువుకోవటానికి వస్తున్న ప్రాథమిక పాఠశాల 30 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుబాటులో లేకుండా ఉందని ఆశ్రమం పాఠశాల బాలుర వసతిగృహంగా ఉండడం వలన బాలికలకు మధ్యాహ్న భోజనం తయారీ దారులు నియామకం చేయటం పాఠశాలకు వచ్చే విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించడం ఇబ్బంది అవుతుందని ఈ సందర్భంగా బృందం దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాలకు అభివృద్ధికి నాడు నేడు పేరుతో నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పిందని కానీ కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో పాఠశాల పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కూటమి ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలను సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆశ్రమం పాఠశాలలు ఉన్న గ్రామాలకు ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా విద్యను అందించాలని, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జెస్ జత కు ప్రభుత్వం చెల్లించాలని కేవలం 80 రూపాయలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటుందని 500 రూపాయలు ఇవ్వాలి అన్నారు అంతే కాకుండా ఆశ్రమ పాఠశాల మెయింటినెన్స్ గ్రాండ్స్ ప్రతి ఏడాది ఇచ్చి విద్యార్థులకు వచ్చేటటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారం సుబ్బారావు, దర్మల వీరభద్రం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పైశాచిక చర్యలకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ.

ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగసుధా కొండ ఆధ్వర్యంలో





**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 16:**కోల్ కత్తా లో వైద్య కళాశాల లో ట్రైని లేడి డాక్టర్ పై జరిగిన పైశాచిక చర్యలకు నిరసనగా అమలాపురం గడియార స్తంభం సెంటర్ లో ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆజాద్ నాగసుధా కొండ ఆద్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలి చేసి నివాళులు అర్పించడం జరిగింది. క్రీడా భారతీ జిల్లా అధ్యక్షులు అల్లాడ శరత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎంత కఠినమైన చట్టాలు తెచ్చిన మహిళల పై పైశాచిక చర్యలు ఆగడం లేదు అని ఇలాంటి చర్యలకు దోషులను అరబ్ దేశాలలో విధంగా ప్రజల ముందు ఉరి తియ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆజాద్ పౌండేషన్ అధ్యక్షులు ఆజాద్ నాగసుధా కొండ మాట్లాడుతూ ప్రాణాలు కాపాడే వైద్యుల పై ఇలాంటి చర్యలు సబబు కాదు అని ప్రజలకు ఆపద వస్తే ప్రాణాలు కాపాడే వైద్యులకు ఆపద వస్తే ప్రజలు అంతా వారికి మద్దతు గా నిలవాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో ఆజాద్ పౌండేషన్ సెక్రటరీ ఈవని విశ్వేశ్వర శర్మ,ఆజాద్ పౌండేషన్ సభ్యులు రంకిరెడ్డి కాశి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బరావు ,పప్పుల రాంబాబు,దంగేటి రమణ,పావులూరి వెంకట్,ఆప్టికల్ రమణ,చింతాపల్లి చిన్న,కొత్తపల్లి వంశి,కుడూపూడి వెంకట్,అడ్డాల కిట్టు,విశాల్ గార్మెంట్స్ హరిష్ సజ్నాని,మేడిచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 16 :** ప్రతీ పేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణంలో స్థానిక మున్సిపల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను శుక్రవారం ఎమ్మెల్యే చినరాజప్ప పునః ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ను తిరిగి అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఐదు రూపాయలకే టిఫిన్, భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏఏ ఆహారం అందిస్తున్నారు? మెనూ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి అన్న క్యాంటీన్‌లోని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దాపురం నియోజకవర్గ కన్వీనర్ విత్తనాల వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ లో ప్రధాని చిత్రపటాన్ని అలంకరించిన నానాజీ



**కాట్రేనికొన పెన్ పవర్ ఆగస్టు 16:** అంబేద్కర్ కొనసిమ జిల్లా కాట్రేనికొన మండలం నడవపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణేదల పవన్ కళ్యాణ్,చిత్రపటాలతో పాటు దేశ ప్రదాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని బిజెపి నాయకులు గ్రంది నానాజీ పంచాయతీ సర్పంచ్ దొమ్మేటి పల్లవి వెంకట్రావు సచివాలయం సెక్రటరీ పీవీ రమణ వారి సమక్షంలో ఎర్పాటు చేశారు ఈసందర్బంగా నానాజి మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పధకాలను ప్రవేశ పెడుతున్నారని అంతర్రాష్ట్ర అభివృద్ధి లో కూటిమి ప్రబుత్వం తో కలిసి అభివృద్దే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని నానాజి తెలిపారు

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి-నలుగురు వ్యక్తులు అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 16:** జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామ శివారు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై శుక్రవారం టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.3200 నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాధరావు తెలిపారు. వీరిని నేడు కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. జగ్గంపేట మండల పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.